**పౌలు – తిమోతి కాపరుల అధ్యయనం – నిర్వహణ మరియు నాయకత్వం O1a - పేజీ 1**


## పొరుగు వారికి మరియు తమలో ఒకరికొకరు పరిచర్య చేసుకొనేలా సహవాసాన్ని క్రమపర్చండి

## యాకోబు యెరూషలేంలో చేసినట్టుగా దేవుని ప్రజలను జ్ఞానయుక్తంగా పర్యవేక్షించండి

పిల్లలకు బోధించేవారు O1b పాఠం చదివి అధ్యయనం చేయాలి

**1. మీ హృదయాన్ని దేవుని వాక్యంతోనూ ప్రార్థనతోనూ సిద్ధపర్చుకొండి.**

ఆత్మవరాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో 1 కొరింథీ 12-14 అధ్యాయాలలో చూడండి.




- ఎవరి మేలు కొరకు దేవుడు మనకు ఆత్మవరాలనిస్తాడు? *(1 కొరింథ 12:4-7)*
- ఒక విశ్వాసి ఏ వరాలను పొందాలో ఎవరు నిర్ణయిస్తారు? *(1 కొరింథీ 12:8-11)*
- ఆత్మవరాలు మరియు వాటి ఉపయోగం దేనితో పోల్చబడ్డాయి? *(1 కొరింథ 12:12-31)*
- మన వరాలను ఉపయోగించడానికి సరియైన కారణమేమై ఉండాలి. *(1 కొరింథ 12:31; 13:1-13)*
- ఏదో ఒక వరానికి అధిక ప్రాధాన్యత నివ్వడాన్ని ఎలా సరిచేయాలి? *(14వ అధ్యాయం)*

**దేవుడు విశ్వాసులకు వివిధ వరాలనిస్తాడు.** కొన్నిసార్లు కొందరికి ఒకటికన్నా ఎక్కువ వరాలనిస్తాడు. తద్వారా మనం ఒకరికొకరం మరియు మన పొరుగు వారికి కూడ పరిచర్య చేయగలుగుతాం.

- పరిశుద్ధాత్ముడు మనకిచ్చిన వివిధ వరాలను ప్రేమతో సమన్వయ పర్చి ఒక శరీరంలోని వివిధ అవయవాలు ఏ విధంగా కలిసి పనిచేస్తాయో ఆ విధంగా కలిసి పనిచేసేలా చేస్తాడు.
- రోమా 12:4-8, 1 కొరింథీ 12 మరియు ఎఫెసి 4:11-16లో అనేక ఆత్మ వరాలున్నాయి.

## జ్ఞానంగల నిర్వాహకులు ప్రతి సహవాసం నుండి దేవుడు ఏం కోరుతాడో ఆ కార్యాలను చేసేలా విశ్వాసులను క్రమపరుస్తారు :

- శ్రమలోనున్న వారికి పరిచర్యచేయాలి (మత్తయి 25:31-46) వారి కొరకు ప్రార్థించాలి (యోహాను 16:24) ప్రార్థనలో విజ్ఞాపన మరియు అపవిత్రాత్మలకు వ్యతిరేకంగాచేసే ఆత్మీయ పోరాటం కూడ ఉంటాయి. హృదయంయొక్క రెండు భాగాలు పరస్పర వరాలైన కనికరం లేదా కరుణ (రోమా 12:8) మరియు విశ్వాసం (1 కొరింథీ 12:9) లను సూచిస్తాయి. ఈ రెండు వరాలు విశ్వాసంద్వారా కలిసి పనిచేసినప్పుడు మన రక్షణ మంచి పనులనే ఫలాలనిస్తుంది (ఎఫెసి 2:8-10) విశ్వాసం కనపర్చిన ఎందరినో యేసు స్వస్థపర్చాడు వారిలో ఒక కుష్ఠువాడు మరియు ఒక శతాధిపతి కూడ ఉన్నారు (మత్తయి 8:1-13) పాతనిబంధనలోని ఎందరో విశ్వాసులు తమ పనుల ద్వారా గొప్ప విశ్వాసాన్ని ప్రదర్శించారు (హెబ్రీ 11)

- ఇతరులు క్రీస్తులో ఎదుగునట్లు వారికి బుద్ధిచెప్పి, జాగ్రత్తలు చెప్పి సహాయం చేయాలి. (కొలస్సి 1:28) మెదడులోని రెండు భాగాలు జ్ఞానం మరియు పరిజ్ఞానం (బుద్ధి) లను సూచిస్తాయి. (1 కొరింథి 12:8) సొలొమోను దానికి ఉదాహరణ (1 కొరింథి 3:5–28).
- ప్రజలను ఆదరించాలి (2 కొరింథి 1:3–7) ఆత్మీయ సమస్యలను వివేచించి గుర్తించాలి (1 కొరింథీ 2:14) రెండు కళ్ళు రెండు ప్రవచనాత్మక వరాలకు సూచనగా ఉన్నాయి. ఒకటి "ప్రవచనం" (ప్రధానంగా ప్రజలను ఆదరించి బలపర్చడానికి ఉపయోగపడుతుంది (1 కొరింథీ 14:2–3) రెండవది ఆత్మల వివేచన (1 కొరింథి 12:10) ఈ రెండింటికి యెషయా మంచి ఉదాహరణ (యెషయా 40:1–14)
- తమ సహవాసాన్ని బలపర్చి జ్ఞానవృద్ధి చేసుకొని నాయకులకు శిక్షణ నివ్వడానికి విశ్వాసులను సిద్ధపర్చాలి. (ఎఫెసి 4:11–12) నోరు బోధనా వరానికి సూచనగా ఉంది (1 కొరింథి 12:28) ఎజ్రా దీనికి ఉదాహరణ (నెహెమ్యా 8) మరియు పౌలు కూడా ఒక మంచి ఉదాహరణ (2 తిమోతి 2:2)
- ఇంకా విశ్వాసముంచని విదేశీయుల భాషలలో మాట్లాడి వారిని ఒప్పించాలి. (1కొరింథి.14:22) నాలుక భాషలలో మాట్లాడే వరాన్ని సూచిస్తుంది. (1కొరింథి.12:10) పెంతెకోస్తు దినాన అపొస్తలులు ఆ పని చేసారు (అపొ.కా.2:1–18)
- విశ్వాసులు మరియు వారి నాయకులు తమ విశ్వాసంలో స్థిరంగా నిలబడి దేవుడు తమకు అప్పగించిన పనులను చేసేలా చూడండి (1కొరింథి.14:26; అపొ.కా.14:21–22) రెండు చెవులు ప్రోత్సహించే వరాన్ని (ప్రజలను హెచ్చరించి వారికి పరిచర్యచేయగలుగునట్లు వారు చెప్పేది శ్రద్ధగా వినగల వరం) (రోమా.12:8) మరియు భాషలకు అర్థం చెప్పే వరాన్ని సూచిస్తాయి. (1 కొరింథి.12:10) పౌలు ఎఫెసి సంఘం పెద్దలను ప్రోత్సహించాడు (అపొ.కా.20:17–38)
- క్రీస్తు శరీరానికి పరిచర్య చేయాలి మరియు ఇతరుల అవసరాలను పట్టించుకోవాలి. (గలతి.5:13; 6:10) రెండు చేతులు పరిచర్య చేసే వరాన్ని (రోమా.12:7) మరియు సహాయపడే వరాన్ని సూచిస్తాయి. (1 కొరింథి.12:28) యెరూషలేంలోని మొట్టమొదటి పరిచారకులు విధవరాండ్రకు పరిచర్య చేశారు (అపొ.కా.6:1–6).
- రోగులను స్వస్థపర్చాలి (లూకా 10:9) ఇవ్వాలి (లూకా 6:38) రెండు అరచేతులు స్వస్థత అద్భుతాలు (1 కొరింథి 12:9–10) మరియు ఇచ్చుట (రోమా.12:8) ను సూచిస్తాయి పొప్లి తండ్రిని పౌలు స్వస్థపర్చాడు (అపొ.కా.28:7–8) దొర్కా దాతృత్వంతో ఇచ్చింది (అపొ.కా.9:36).
- ఇతరులు అనుసరించగల మార్గాలను ఏర్పరచండి (1కొరింథి.11:1) రెండు కాళ్ళు నడిపింపునిచ్చే నాయకత్వం (రోమా.12:8) మరియు పరిపాలన (1 కొరింథి.12:28) లను సూచిస్తాయి. దావీదు ఈ రెండూ చేశాడు (1 సమూ.23:1–5; 2 సమూ.5)
- క్రీస్తును ప్రకటించాలి (లూకా 24:46–48; అ॥కా॥ 1:8) రెండు పాదాలు అపొస్తలత్వం (మిషనరీలు) మరియు సౌవార్తీకరణను సూచిస్తాయి (ఎఫెసి 4:11–12) ఈ రెండింటికి పౌలు మంచి ఉదాహరణ (రోమా 15:20–21)

**అపొస్తలుల కార్యములు 15:1–31** చదవండి. కలిసి మెలిసి ఐక్యతతో పనిచేయగలుగునట్లు మతాచారాలను గూర్చిన తీవ్రమైన సమస్యను యాకోబు మరియు ఇతర సహవాసాల పెద్దలు (యూదా సంఘాలు మరియు అన్యజనుల నుండి ఏర్పడ్డ యూదులు కాని వారి సంఘాలు) పెద్దలు మతాచారాలను పాటించే విషయంలో ఏర్పడ్డ తీవ్రమైన సమస్యలను ఎలా పరిష్కరించారో గమనించండి. ఆ సమయంలో సహవాసాలలో రెండు భిన్నమైన సంస్కృతులున్నప్పుడు యెరూషలేములో యాకోబు ప్రముఖ బోధకుడు.)

**నేపథ్యం :** యూదులు కొన్ని శతాబ్దాలపాటు పాతనిబంధన ధర్మశాస్త్రం పాటించారు. దాని ప్రకారం జంతు బలులు అర్పించాలి, తన సోదరుడు సంతానం లేకుండానే చనిపోతే అతని భార్యను పెళ్ళి చేసుకోవాలి. సబ్బాతు దినాన

పనిచేసే వారిని రాళ్ళతోకొట్టి చంపాలి. కేవలం యెరూషలేంలో మాత్రమే దేవుని ఆరాధించాలి ఇటువంటివే మరెన్నో నియమాలు దానిలో ఉన్నాయి.

- విశ్వాసముంచిన అన్యులలో చాలా మందికి ఆ ప్రాచీన ఇశ్రాయేలు నియమాలను గూర్చి తెలియదు. చివరికి ఈ రోజులలో కూడ కొంత మంది పాతనిబంధన నియమాలను క్రొత్త నిబంధనలోకి తేవడానికి ప్రయత్నిస్తారు. పరిశుద్ధాత్ముడు వారిని నడిపించడానికి అవకాశమివ్వరు.
- ఇప్పుడు మనం కేవలం దేవున్ని హృదయపూర్వకంగా ప్రేమించి, పొరుగు వారిని మనవలె ప్రేమించడం ద్వారా మాత్రమే దేవుని ధర్మశాస్త్రాన్ని నేరవేర్చగలమని యేసు చెప్పాడు. (మత్తయి 22:37–40; రోమా. 13:8–10) ప్రేమ అనేది పరిశుద్ధాత్మఫలం (గలతీ. 2:22) దేవుడు పాతనిబంధన స్థానంలో క్రొత్త నిబంధననెలా ఇచ్చాడో తెలుసుకోవడానికి 2కొరింథి. 3:6–18 మరియు హెబ్రీ. 8:6–13 చదవండి.

**అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయంలో** క్రింది విషయాలు తెలుసుకొండి.

- రక్షించబడడానికి ఏంచేయాలని కొంత మంది యూదా విశ్వాసులు భావించారు? *(జవాబు : అ॥కా॥ 15:1)*
- విశ్వాసులైన పరిసయ్యులు (మతాచారాలను కచ్చితంగా పాటించే ఒక తెగ) యూదులు కాని విశ్వాసులపై బలవంతంగా రుద్దాలనుకొన్న నియమమేది? *(అ.కా. 15:2–5 చూడండి. ఆ పాతనిబంధన ఆజ్ఞ ప్రాచీన ఇశ్రాయేలు జనాంగానికి ఇవ్వబడింది. క్రొత్త నిబంధన కొరకు కాదు)*
- పేతురు యొక్క సలహా *(అ.కా. 15:6–11 చూడండి)*
- దేవుడు ఎటువంటి ప్రజల మధ్య అద్భుతంగా పనిచేయడం పౌలు మరియు బర్నబాలు చూశారు? *(అ.కా. 15:12 చూడండి)*
- యాకోబు ఏమి ప్రస్తావించుట చేత ఆ సమస్య పరిష్కరింపబడెను *(అ.కా. 15:13–21 చూడండి)*
- దాని ఫలితం *(అ.కా. 15:22–31 చూడండి)*

**2. మీ జతపనివారితో కలసి వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళిక తయారుచేయండి.**

ఇంకా ఇతరులకు పరిచర్యచేయని విశ్వాసులను దర్శించండి మరియు వారు పరిచర్య ప్రారంభించడానికి సహాయం చేయండి. పై జాబితాలో సూచించబడిన పరిచర్యలలో మీ సహవాసానికి అవసరమైన ఏ పరిచర్యనైనా ప్రారంభించండి.

**3. మీ తోటి సేవకులతో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు ప్రస్తుతావసరాలకు తగిన కార్యక్రమాన్ని రూపొందించండి.**

దేవుడు మననుండి ఏ కార్యాలను ఆశిస్తున్నాడో వాటికి సంబంధించిన వరాలేమిటో **వర్ణించండి.** యాకోబు మరియు ఇతర పెద్దలు విశ్వాసులలో ఐక్యతను ఏ విధంగా పెంపొందించారో **వివరించండి.** పైన ఇవ్వబడిన ప్రశ్నలడగండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న అంశాలను ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 17:18–24 చదవండి. యేసు ప్రభువు ప్రభురాత్రి భోజనం స్థాపించినప్పుడు మనలో ప్రేమతో కూడిన ఐక్యత ఉండాలని ప్రార్థించాడని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురుగా కూడి ఆత్మవరాలను గూర్చి చర్చించండి మరియు ఒకరికొరకొకరు ప్రార్థించండి.

**కంఠత వాక్యం :** ఎఫెసి. 4:14–17.

**ప్రార్థన :** దేవా ఇతరులకున్న ఆత్మ వరాలను గుర్తించడానికి మరియు మాకున్న వాటిని గూర్చి అతిశయించకుండా ఉండడానికి సహాయం చేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net